శరన్నవరాత్రి వైభవం


దుర్గామాత అమ్మవారి వద్ద నిర్వహించిన పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

దుర్గామాత అలంకరణలో సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారు

సికింద్రాబాద్, అక్టోబర్ 11: తొమ్మిదో రోజు బీదలబస్తీలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పూజలు జరిగాయి. చండీ హోమం నిర్వహించారు. హోమంలో రవీందర్ దంపతులు ఆలయ కమిటీ సభ్యులు సీతారాం, శేషగిరిరావు, మల్లేశ్, శ్రీనివాస్, శేఖర్, వివేక్, చందన, వందన తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్‌పేట్: పద్మారావునగర్ హమాలీబస్తీలో జైభవాని మాతా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాన్ని కార్పొరేటర్ హేమలత, బీఆర్ఎస్ నాయకులు పవన్ కుమార్‌గౌడ్, లక్ష్మిపతి, కుశాల్, ప్రేమ్‌కుమార్, విజయ్‌శంకర్ సందర్శించారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

వివేక్‌నగర్ ఆంజనేయ ఆలయ ప్రాంగణంలో అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్


మహంకాళి అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించిన మర్రి శశిధర్‌రెడ్డి

వారాసిగూడ జై భవాని ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానంలో పాల్గొన్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

మహంకాళి అమ్మవారికి పూజలు చేస్తున్న సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ

గాంధీనగర్‌లో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ

అమీర్‌పేట్: అన్నదానం చేస్తున్న కాసాని జగదీశ్ ముదిరాజ్, నాగరాజు, హిమవంత్ తదితరులు


గాంధీనగర్‌లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎం ఎన్ శ్రీనివాస్‌రావు

రాంనగర్‌లో పూజల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి

చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో అయుధ పూజలో చిక్కడపల్లి ఏసీపీ, ఇన్‌స్పెక్టర్, ఎస్సైలు, సిబ్బంది

బాలాత్రిపుర సుందరీ విగ్రహ ప్రతిష్ఠాపన

బొల్లారం, అక్టోబర్ 11: కంటోన్మెంట్ ఎనిమిదో వార్డు బొల్లారం డౌటన్ బజార్ హనుమాన్ ఆలయంలో దాతలు పర్శ నిరంజన్, పర్శ వెంకటరమణ ఆధ్వర్యంలో శుక్రవారం బాలాత్రిపుర సుందరీ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠాపన ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి మహేందర్‌రెడ్డి, బోర్డు మాజీ సభ్యుడు లోక్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయాల్లో పలువురి పూజలు

చిక్కడపల్లి, అక్టోబర్ 11: వివేక్‌నగర్‌లో ఆంజనేయ ఆలయంలో ప్రాంగణంలోని భువనేశ్వరీదేవి శుక్రవారం మహిషాసురమర్థిని అలంకరణలో దర్శనం ఇచ్చారు. అమ్మవారిని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ దర్శించుకున్నారు. ఈఓ మాచర్ల దేవనాథం పాల్గొన్నారు. లోయర్ ట్యాంక్‌బండ్ కనకాల కట్టమైసమ్మ ఆలయంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త జి.గౌతమ్ కుమార్‌పటేల్, ఈఓ కె.సాంబశివరావు, అర్చకుడు సాత్విక్‌శర్మ పాల్గొన్నారు.

బేగంపేట్: సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమ్మవారు దుర్గామాత దేవి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. బేగంపేట్‌లోని భూలక్ష్మి, అమ్మవారు, ప్రకాశ్‌నగర్ కట్టమైసమ్మ ఆలయాల్లో దసరా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు పూజలు చేశారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం రాంగోల్‌పేట్ డివిజన్‌లోని కస్తుర్బానగర్‌లో నిర్వహించిన దుర్గామాత పూజల్లో పాల్గొన్నారు. బస్తీ నిర్వాహకులు ఎమ్మెల్యేను సత్కరించారు.

వైద్యం చేయించడంలో నిర్లక్ష్యం వద్దు

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


ఎల్‌వోసీ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, అక్టోబర్ 11: ఆర్థిక పరమైన ఇబ్బందుల కారణంతో వైద్యం చేయించడంలో నిర్లక్ష్యం వహించొద్దని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. శుక్రవారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో మోండా మార్కెట్ డివిజన్ మారుతివీధికి చెందిన శారదకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌వోసీని ఆమె కుమారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జయరాజ్ పాల్గొన్నారు.

దుర్గా పూజలో పాల్గొన్న గవర్నర్

మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేబ్‌వర్మ

చిక్కడపల్లి: ఎన్టీఆర్ స్టేడియంలో హైదరాబాద్ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేబ్‌వర్మ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ బెంగాలీ సమితి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమానికి జంటనగరాల్లో ఉన్న బెంగాలీలు హాజరయ్యారు.

మేడిబావి పోచమ్మ ఆలయంలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు, ఆలయ ఫౌండర్ ట్రస్టీ పరికిబండ కళాప్రకాశ్

ప్రతిరోజు కోడిగుడ్డు తినాలి

ప్రపంచ గుడ్డు దినం సందర్భంగా గాంధీ దవాఖానలో కరపత్రాలను విడుదల చేసిన డాక్టర్ రాజకుమారి

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 11: ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతిరోజు కోడి గుడ్డు తినాలని గాంధీ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ సీహెచ్ఎన్ రాజకుమారి అన్నారు. శుక్రవారం ఎవియన్ వెట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఎగ్ డే నిర్వహించారు. గుడ్డు తినడం వలన కలిగే ప్రయోజనాల గురించి డాక్టర్ ఎస్.రవీందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రావు, డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, డాక్టర్ విష్ణుప్రసాద్, ఎన్ఈసీసీ ఏజీఎం సంజీవ్ చింతవర్, ఉదయ్ సింగ్ మాట్లాడారు. కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆరు వేల కోడిగుడ్లను వారు దవాఖానలోని రోగులకు పంపిణీ చేశారు. దవాఖాన డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్‌కుమార్, ఆర్ ఎంఓ డాక్టర్ శేషాద్రి పాల్గొన్నారు.

వ్యాయామంతో శారీరక, మానసిక ఆరోగ్యం


బీదలబస్తీలో ఓపెన్ జిమ్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్, అక్టోబర్ 11: వ్యాయామంతో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని కేంద్ర మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని బీదల బస్తీగ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను సికింద్రాబాద్ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో దృఢమైన జీవితాన్ని కొనసాగించాలని అన్నారు. యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందగలుగుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

రాంగోపాల్‌పేట్‌లో..

బేగంపేట్: రాంగోపాల్‌పేట్ డివిజన్లోని నల్లగుట్ట మెక్లాడ్‌గూడలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ సెంటర్‌ను శుక్రవారం కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం జిమ్ పరికరాలతో కాసేపు కుస్తీ పట్టారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ చీర సుచిత్ర, నాయకులు చీర శ్రీకాంత్, శ్యాంసుందర్ గౌడ్, సందీప్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

నామాలగుండు వీరాంజనేయ స్వామి ఆలయంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పూజలు

బోయిన్‌పల్లిలోని వీరాంజనేయ ఆలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను శాలువాతో సత్కరిస్తున్న ఆలయ కమిటీ

అమీర్‌పేట్: బల్కంపేట్‌లో నెలకొల్పిన దుర్గామాతకు పూజలు నిర్వహించిన బీజేపీ సీనియర్ నాయకులు వెల్లాల రాంమోహన్

బన్సీలాల్‌పేట్: పూజల అనంతరం కార్పొరేటర్ కె.హేమలతను సన్మానిస్తున్న మండప నిర్వాహకులు

బీదల బస్తీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో జరిగిన చండీ హోమంలో పాల్గొన్న భక్తులు

వారాసిగూడలో జై భవాణి ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన పూజలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కంది నారాయణ

అమ్మవారిని దర్శించుకుంటున్న బీఆర్ఎస్ నాయకుడు నగేశ్ ముదిరాజ్


హోమంలో గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావని దంపతులు


బోయిన్‌పల్లిలోని బీఆర్ఎస్ నేత టింకూ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో పూజలు నిర్వహిస్తున్న కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్

వెయిట్ లిఫ్టింగ్‌లో కార్ఖాన యువకుడి సత్తా

వెయిట్ లిఫింగ్ పోటీల్లో సత్తా చాటిన శ్రీవర్ధన్

మారేడ్‌పల్లి, అక్టోబర్ 11: వెయిట్ లిఫింగ్ పోటీల్లో కంటోన్మెంట్ కార్ఖానవాసి సీజే శ్రీవర్ధన్ సత్తా చాటాడు. హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి వెయిట్ లిఫింగ్‌లో హైదరాబాద్ నగరం నుంచి జూనియర్ విభాగంలో రజత పథకాన్ని పొందాడు. శ్రీవర్ధన్ సికింద్రాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కాలేజీలో చదువుతున్నాడు. మహారాష్ట్ర కేలో ఇండియాలో శిక్షణ పొందుతున్నాడు. ఈ సందర్భంగా పలువురు యువకుడిని అభినందించారు. భవిష్యత్‌లో మరెన్నో పథకాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు.

'ఆరోపణలు సరికాదు'

మల్కాజిగిరి, అక్టోబర్ 11: బీఆర్ఎస్ నాయకుడు, మల్కాజిగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ గుడిమెట్ల సూర్యనారాయణ రెడ్డిపై మౌలాలి డివిజన్ తిరుమలనగర్‌లోని భూమి విషయంలో ఆరోపణలు సరికాదని కుమారుడు డాక్టర్ రాకేశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మల్కాజిగిరిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాకేశ్ రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి 1969లో తాజీమ్నిసా బేగం వద్ద 19ఎకరాల 20గుంటల భూమిని అగ్రిమెంట్ చేసుకున్నామని, ఆమె చనిపోయిన తర్వాత ఆమె కొడుకులు సుజ్జిత్ అలీ, బషారత్ అలీ, కూతురు వక్రునీసాకు మళ్లీ డబ్బులు చెల్లించి 1974లో అగ్రిమెంట్, 1977లో సేల్ డీడ్ చేసుకున్నామని తెలిపారు.

సాంస్కృతిక ప్రదర్శన

కొండాపూర్, అక్టోబర్ 11: మాదాపూర్‌లోని శిల్పారామంలో శారీస్ ఆఫ్ ఇండియా ఉత్సవాలు సందడిగా సాగుతున్నాయి. కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. బెంగళూరుకు చెందిన ఐక్యం డాన్స్ కంపెనీ కళాకారులు గణేశా పంచరత్న, కంజదళయాదాక్షి, దేవిస్తుతి, ఓంకార రూపిణి, తిల్లాన అంశాలను భరతనాట్య నృత్యరూపకంలో ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నారు.

శిల్పారామంలో ఆకట్టుకున్న భరతనాట్యం

ఉప్పల్ మినీ శిల్పారామంలో చిన్నారుల కూచిపూడి భరతనాట్యం

రామంతాపూర్, అక్టోబర్ 11: ఉప్పల్ మినీ శిల్పారామంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతిభ రాజ్‌గౌడ్ శిష్యబృందంతో నిర్వహించిన కూచిపూడి భరతనాట్యం పలువురిని ఎంతో ఆకట్టుకుంది. మహాగణపతి, శ్రీశారదాంబ, ఓం కారరూపిణి, అఖిలాండేశ్వరీ, జనుతశబ్దం, బతుకమ్మ పాట, అంబాష్టకం, దేవీస్తుతి, మహిషాసురమర్ధిని, బ్రహ్మాంజలి, సరస్వతి స్తుతి తదితర కీర్తనలు అలరించాయి, ఈ కార్యక్రమంలో సాయిహాన్సిక, పునీత, లాస్యశ్రీ, స్మిత, సంయుక్త, సహస్ర, నిత్యశ్రీ, రితిక, ఆరాధ్య, హాన్విక, రోహిణి, గౌతమి, శాన్వి, గాంగన, పూర్వి, సుధీక్ష, రంజనీ, వేదశ్రీ పాల్గొన్నారు.

కార్మికులకే అడ్డా స్థలాన్ని కేటాయించాలి

జగద్గిరిగుట్ట, అక్టోబర్ 11: కార్మికులకు వినియోగించాల్సిన స్థలాన్ని వేరే అవసరాలకు కేటాయించడం తగదని సీపీఐ నేతలు డిమాండ్ చేశారు. సమస్యపై శుక్రవారం జగద్గిరిగుట్టలో శుక్రవారం నిరసనకు దిగారు. ఇక్కడి లాస్ట్‌బస్టాపులో దశాబ్దాలుగా భవన, ఇతర రంగాల కార్మికుల అడ్డా కొనసాగుతున్నది. ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో అడ్డుగా ఉండటంతోపాటు తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో హెచ్ఎంటీ ఖాళీ స్థలంలో తాత్కాలిక అడ్డా ఏర్పాటు చేసుకున్నారు. ఈ స్థలాన్ని కేటాయించాలని రెండు నెలల కిందట మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు ఇవ్వగా.. పరిశీలన చేపట్టారు. ఇటీవల అధికారులు అదే స్థలాన్ని బ్లూక్రాస్ సొసైటీకి కేటాయించారు. తమకు అదేచోట అడ్డా ఏర్పాటు చేసి బ్లూక్రాస్‌కు మరో ప్రాంతాన్ని ఎంపికచేయాలని కార్మికులు కోరుతున్నారు.జెండా గద్దెలు తొలగించి స్థలాన్ని చదును చేయడం తగదన్నారు. సమస్య పరిష్కరించకుంటే ఆందోళనకు దిగుతామన్నారు. ఏసురత్నం, ఉమామహేశ్, ఏఐటీయూసీ, భవన నిర్మాణ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నిరసనలో సీపీఐ నాయకులు, కార్మికులు